మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 5 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8

తుది ఓటర్ జాబితా విడుదల

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో



# బిఆర్ఎస్ ఏ క్షణంలోనైనా చీలిపోవచ్చు



- కెటిఆర్ కాదు... ఆయన ట్విట్టర్ టిల్లు
- మోదీ జనాదరణ తట్టుకోలేక విషం కక్కుతున్నాడు
- 15 రోజులుగా కెసిఆర్ కనిపించడం లేదు.. ట్విట్టర్ టిల్లు మాయేనా ఇది..?
- ప్రధాని మాటలు అక్షరాలా నిజం..
- కర్ణాటక ఎన్నికల్లో డబ్బులు పంపింది నిజం కాదా..?

: బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః ప్రధాని నరేంద్ర మోడీ కెసిఆర్ భాగోతాన్ని బట్టబయలు చేయడంతో బిఆర్ఎస్‌లో గుబులు మొదలైంది.. ఇదే విషయమై సిఎం విషయంలో చిచ్చురేగింది.. ట్విట్టర్ టిల్లు (కెటిఆర్) టివిలు పగులగొడుతున్నాడు.. కెసిఆర్ సడ్డకుని కొడుకు సంతోష్ రావును ఇంటికి రాకుండా చేశారు... ఈ వ్యవహారంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో చర్చ జరుగుతోంది.. ట్విట్టర్ టిల్లు నాయకత్వంలో ఎన్నికలకు వెళితే, తమకు డిపాజిట్లు కూడా రావనే భయం వారికి పట్టుకుంది.. అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు. కెసిఆర్ 15 రోజుల నుండి బయటకు రాకపోవడంపై అనుమానం వస్తోందని, కేటీఆర్ మిగతా 2లో..

## తెలంగాణలో అవినీతి జరుగుతోంటే
# కేంద్రం ఏం చేస్తోంది..?

- సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అన్యాయం
- ఎమ్మెల్యేల జోక్యం వల్ల అనర్హులకు అందలం
- బిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



చిగురుమామిడి, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని వ్యాఖ్యానించిన ప్రధాని నరేంద్ర మోడీ వాటిని అరికట్టేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు సమాన న్యాయం జరిగేలా వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, తెలంగాణను కుటుంబ పాలనతో దోచుకుంటున్నారని, ఈ ప్రాంత ప్రజలను నిలువునా దగా చేస్తున్నారని వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌కు కెసిఆర్ డబ్బులు పంపారని ప్రధాని ఆరోపణలు చేయడం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా లక్షల కోట్ల అవినీతి జరిగిందని స్వయానా హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించడం ప్రజలు గమనిస్తున్నారని, అంత అవినీతి మిగతా 2లో..

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

అతి త్వరలో
కరీంనగర్ ఎడిషన్ కేంద్రంగా వెలువడనున్న

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ టౌన్ & ఎడ్యుకేషన్, సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి, టౌన్, రూరల్, రామడుగు

**పెద్దపల్లి :** పెద్దపల్లి ఆర్.సి, టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల టౌన్, తంగళ్ళపల్లి, వేములవాడ (ఆర్.సి), రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, బోయినిపల్లి.

**జగిత్యాల :** జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి

**నిజామాబాద్ :** నిజామాబాద్ క్రైం, టౌన్, రూరల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, నవీపేట్, వేల్పూర్, ఆర్మూర్ టౌన్, రూరల్, మాక్లూర్, నందిపేట్.

**ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి** జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్‌తో పాటు మండల విలేఖరులు కావలెను.

- Friends Digitals, KNR - 7989030554

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
కె. తిరుపతి రెడ్డి, మేనేజర్, బ్యూరో ఇంచార్జి
సెల్ : 83339 98076

# బిఆర్ఎస్ ఏ క్షణంలోనైనా చీలిపోవచ్చు

మొదటి పేజీ తరువాయి..
పెడుతున్న ఇబ్బందుల వల్ల ఆయన బయటకు రావడం లేదా అని వ్యాఖ్యానించారు. కెసిఆర్ ను బయటకు తీసుకొచ్చి ప్రెస్ తోనైనా మాట్లాడించాలని, తద్వారా మాకు కన్పించేలా చేయాలని కల్వకుంట్ల కుటుంబాన్ని కోరుతున్నట్లు తెలిపారు. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మోడీకి పెరుగుతోన్న ఛరిష్మాను తట్టుకోలేక కెటిఆర్ విషం కక్కుతున్నారన్నారు. ఆయన భాషను చూసి యావత్ రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆయన నాయకత్వంలో పోటీ చేసేందుకు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కెటిఆర్‌ను సిఎం చేయాలనే విషయం బిఆర్ఎస్ నేతలే భరించలేదని, ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఏ క్షణాన్నైనా చీలడం ఖాయమని జోస్యం చెప్పారు. కేసీఆర్ సీఎం కాకముందు ఆ కుటుంబం ఆస్తి ఎంత? సీఎం అయ్యాక ఎన్ని రెట్లు పెరిగాయో బహిరంగంగా వెల్లడించే దమ్ముందా? అని బండి సంజయ్ సవాల్ విసిరారు. బీజేపీని దెబ్బతీయడానికి ఇతర రాష్ట్రాల్లో వేల కోట్లు పెట్టబడులు పెట్టే స్థాయికి కేసీఆర్ వచ్చారని ఆరోపించారు. జాతీయ స్థాయి సీనియర్ పాత్రికేయుడు కూడా ఈ విషయాన్ని వెల్లడించిన మాట వాస్తవం కాదా? దీనిపై చర్చించే దమ్ముందా? అని ప్రశ్నించారు. కర్నాటక ఎన్నికల్లో వందల కోట్లు పంచింది నిజం కాదా? ఇతర రాష్ట్రాల నుండి వచ్చే నాయకులను స్పెషల్ ఫ్లైట్ లో తీసుకొచ్చి డబ్బు సంచులు ఇచ్చింది నిజం కాదా? ఇంత డబ్బు మీకు ఎక్కడి నుండి వచ్చింది? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు బిఆర్ఎస్‌ది ఏ కూటమని, 2009 ఎన్నికల ఫలితాలు రాకముందు పిలువని పేరంటానికి వెళ్లినట్లు ఎన్డీఎ ర్యాలీలో కెసిఆర్ ఎందుకు పాల్గొన్నారో..? కెటిఆర్ సమాధానమివ్వాలన్నారు. బిజెపి ఏ కులానికి, మతానికి వ్యతిరేకం కాదని బండి స్పష్టం చేశారు. మజీద్‌లు, దర్గాలకు నిధులు కేటాయిస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, దేవాలయాల్లో దూప దీప నైవేద్యాలకు ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించానని, ఇది ముస్లీం మతానికి వ్యతిరేకం కాదన్నారు. ట్రిపుల్ తలాఖ్ రద్దు చేసిన తరువాత ముస్లిం మహిళలు బిజెపికి మద్దతిస్తున్నారని, బీఆర్ఎస్ ను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. వాస్తవాలు మాట్లాడితే ఓర్వలేని ఎంఐఎం, బిఆర్ఎస్ నేతలు తమ ఇంటిపైకి, ఆఫీస్ పైకి దాడి చేయించడానికి వస్తున్నారన్నారు.

మేం భయపడేటోళ్లం కాదు బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేసి గెలవలేక ఎంఐఎంకు డబ్బులిచ్చి వాళ్లతో కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, ఎంఐఎంలు రెచ్చిపోతే ఊరుకునే పార్టీ బీజేపీ కాదని.. కరీంనగర్ లో బీజేపీ లేకపోతే బీఆర్ఎస్ సపోర్ట్ తో ఎంఐఎం కరీంనగర్ మొత్తాన్ని కబ్జా చేసి అరాచకాలకు పాల్పడే ప్రమాదముందని, ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.

# తుది ఓటర్ జాబితా విడుదల

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,అక్టోబర్04(మనంప్రతినిధి)జిల్లాలో తుది ఓటరు జాబితా విడుదల చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంథని, రామగుండం, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తుది ఓటరు జాబితా విడుదల చేశామని, జిల్లా వ్యాప్తంగా 3లక్షల 45 వేల829 మంది పురుషులు, 3ల క్షల 48వేల 729మంది మహిళలు, 54ఇతర జెండర్, మొత్తం 6లక్షల 94వేల 612మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో లక్షా 23వేల 768మంది పురుషులు, లక్షా 25వేల 555మంది మహిళలు, 9ఇతర జెండర్, మొత్తం2లక్షల 49వేల 332మంది ఓటర్లు, రామగుండం నియోజకవర్గం పరిధిలో లక్షా 8వేల233 పురుషులు, లక్షా 6వేల 716మంది మహిళలు, 25ఇతర జెండర్, మొత్తం 2లక్షల 14వేల 974 మంది ఓటర్లు, మంథని నియోజకవర్గ పరిధిలో లక్షా 13వేల 828 పురుషులు, లక్షా 16 వేల 458మంది మహిళలు, 20ఇత ర జెండర్, మొత్తం 2లక్షల 30 వేల 306మంది ఓటర్లు తుది జాబితాలో ఉన్నారని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణలో అవినీతి జరుగుతోంటే

# కేంద్రం ఏం చేస్తోంది..?

మొదటి పేజీ తరువాయి..
జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వంలో కీలక వ్యక్తులుగా వాటిపై ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్, బిజెపి ఒకటేనని బిఆర్ఎస్ ఆరోపణలు చేస్తుందని రాష్ట్రంలో ఈ పార్టీల వల్ల ప్రజలు గందరగోళానికి గురవుతున్నారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు ఏర్పాటు చేశామని బిజెపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రాజెక్టులకు జాతీయ హోదా లాంటి అంశాలను మరిచారని విభజన హామీ చట్టాలను అమలు చేయలేదని చాడ గుర్తు చేశారు. రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపికి అధికారం రావడం కల్ల అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలులో అర్హులైన అసలైన నిరుపేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల కేటాయింపులో ఎమ్మెల్యేల జోక్యం తీవ్రమవుతుండడంతో సంక్షేమ పథకాలు అనర్హుల పాలవుతున్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, గతంలో సంక్షేమ పథకాలను గ్రామసభల ద్వారా అర్హులైన పేదలకు గుర్తించి వారికి అందించే వారని అందుకు విరుద్ధంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. దాన్ని నిలువరించవలసిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఉందని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గూడెం లక్ష్మి, అందె చిన్నస్వామి, ముద్ర కోల రాజయ్య, మాజీ మండల కార్యదర్శులు తేరాల సత్యనారాయణ, ఎనగందుల రాజయ్య, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు రాకం అంజవ్వ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః మండలంలోని మహాత్మానగర్, తిమ్మాపూర్, పోరండ్ల, మల్లాపూర్, గొల్లపల్లి, రామ కృష్ణ కాలనీ గ్రామాల్లో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయికి ఆయా గ్రామాల ప్రజలు భారీ బైక్ ర్యాలీలతో బతుకమ్మలు, కోలాటం, డప్పు చప్పు ళ్లతో, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్ వీరారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ దుంద్ర నీలమ్మ రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, సల్ల రవీందర్, మాతాంగి లక్ష్మణ్, ఎలుక ఆంజనేయులు, పొన్నం అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నా



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారి న్యాయమైన కోర్కెలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. తక్షణమే కార్మికులను పర్మినెంటు చేయడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మోర అజయ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసార శంకర్, పట్టణ అధ్యక్షులు సుల్తాన్ శంకరయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు గడ్డం భారతక్క, గడ్డం విజయ, రెడ్డిమల్ల రాజయ్య, అర్జున్, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే న్యూటెక్ గని పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

నస్పూర్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ పునరుద్ధరణ కోసం శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలోని సిఈఅర్ క్లబ్ లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కొనసాగింది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు, ప్రభావిత గ్రామాల యువకులు, ప్రజా ప్రతినిధులు, పర్యావరణ సామాజిక వేత్తలు, యునియన్ లీడర్లు తదితరులు పాల్గొని పలు సమస్యలు వివరించారు. ఆర్కే న్యూటెక్ గని 327.40 హెక్టార్ల విస్తీరణంలో 1983లో ప్రారంభమైందని, ప్రతి సంవత్సరం 0.33మిలియన్ టన్నుల ఉత్పత్తితో ప్రారంభమైన గని ప్రస్తుతం ఎస్డిఎల్ యాంత్రాలను ఉపయోగించి సెమీ మెకనైజేషన్ టెక్నాలజీ ద్వారా కేవింగ్ విధానంలో బోర్డు, పిల్లర్ పద్ధతిలో నిర్వహించబడుతోంది. పునర్ధ్రువీకరణలో ఎటువంటి ఇబ్బందిలేదని ప్రజలకు తాగడానికి శుద్ధనీటిని అందించాలని, ఆర్కే6 గని వద్ద స్మశనవాటిక గతంలో ఆఫీసర్ల దృష్టికి తీసుకు వచ్చిన ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి లేదని, ఆర్ఓ ప్లాట్లు ఇంకా కాలనీలలో ఏర్పాటు చేయాలని, వేల సంఖ్యాలో కార్మికులు ఉన్న శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి స్టేడియాన్ని అబివృద్ధి చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఆఫీసర్ల దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి ప్రబావిత గ్రామాల్లో సిఎస్ఆర్ నిధుల ద్వారా అబివృద్ధి




జరుగుతుందిని ప్రభుత్వం నుండి పర్యావరణ అనుమతులు ఇవ్వడానికి పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి అభ్యంతరం లేదని కాన్కూర్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తెలిపారు. యునియన్ లీడర్లు, పర్యవరణ వేత్తలు, ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను ఏరియా పరిధిలోనివి విలైనంత తోందరలో పరిష్కరిస్తామని శ్రీరాంపూర్ జీఎం సంజీవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పర్యవరణ బోర్డు ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్, పర్యావరణ జీఎం గణపతి, అదనపు జీఎం శ్రీనివాస్, రవికిరణ్, ఎస్ఓటు జీఎం రఘుకుమార్, డిజీఎంలు, ఎజెంట్లు, మేనేజర్లు, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

## పండుగ వాతావరణంలో బతుకమ్మ చీరల పంపిణీ

సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః దేశంలో ఎక్కడా లేనివిధంగా విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉంటూ ఆశీర్వదించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల కాన్ఫరెన్స్ హల్ లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ నేతృతంలోని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డలకు కానుక బతుకమ్మ చీరలను ఏటా ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ



చీరల పంపిణీ తో సిరిసిల్ల లోని పవర్ లూమ్ నేత కార్మికుల కుటుంబాలకు నిరంతరం ఉపాధి లభించి ఆర్థికంగా బాగుపడ్డారన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ తో పాటు మహిళా సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందన్నారు. న్యూట్రిషన్ ,కేసీఆర్ కిట్ , గృహలక్ష్మి వంటి అనేక కార్యక్రమాలను మహిళల పేరుతోనే ప్రభుత్వం అమలు చేస్తుందని ఆమె తెలిపారు. గడపగడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల సర్కార్ గా పేరు పొందిందన్నారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో కెటిఆర్ నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే రానున్న రోజుల్లో దేశానికే నమూనాగా ఈ జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వచ్చే బతుకమ్మ పండుగకు జిల్లాలోని మహిళా ప్రజా ప్రతినిధులందరం బతుకమ్మ చీరలు ధరించి వేడుకల్లో పాల్గొంటామని చెప్పారు. రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ప్రభుత్వ ప్రత్యేక చొరవతో బతుకమ్మ పండుగ ప్రపంచ పండుగగా ఆవిర్భవించిందని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాదులో ఆంధ్ర మహిళలు బతుకమ్మ ఆడాలంటే నామోషీగా ఫీల్ అయ్యే పరిస్థితి నుంచి ఉత్సాహంగా, భక్తితో గౌరమ్మను పూజిస్తూ బతుకమ్మ వేడుకలను ఆడుకుంటున్నారన్నారు. తెలంగాణకే ప్రత్యేకించిన బతుకమ్మ పండుగకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. సహజంగా దేవునికి పూలను పెట్టి పూజిస్తామని, బతుకమ్మ పండుగ లో మాత్రం పూలకే పూజలు చేసే గొప్ప సంస్కృతి మనది అన్నారు. బతుకమ్మ పండుగకు ప్రతి ఏటా సిఎం కేసీఆర్ నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరలను కానుకగా అందజేస్తుందన్నారు. ఆడబిడ్డలకు కానుకగా అందించే బతుకమ్మ చీరల ద్వారా సిరిసిల్లలోని పవర్లూమ్ నేత కార్మికులు సుస్థిర ఆదాయం పొందుతున్నారన్నారు. గతం కంటే ఆకర్షణీయంగా బతుకమ్మ చీరలను తీర్చిదిద్దామని చెప్పారు. ఈ బతుకమ్మకు ప్రభుత్వం 25 రంగులలో, 25 డిజైన్లలో, 525 రకాల చీరలను రూపొందించి పంపిణీ చేస్తుందన్నారు. రెండు రోజులలో అందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ బతుకమ్మ చీరల పంపిణీతో తెలంగాణ ఆడబిడ్డల



మోముల్లో ఆనందాన్ని నింపిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుదేనన్నారు. అదే సమయంలో నేతన్న కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించాలని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక అన్నగా ,మేనమామగా తెలంగాణ మహిళలకు బతుకమ్మ చీరలను ఏటా అందజేస్తున్నారని తెలిపారు. బతుకమ్మ చీరల ఆర్డర్ లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుంచి బయటపడి ఆత్మగౌరవంతో నేతన్నలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని మహిళా లోకాన్ని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య, నాఫ్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డిఆర్‌డివో నక్క శ్రీనివాస్, చేనేత , జౌళి శాఖ జిల్లా అధికారి సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ ఆయాజ్, సెస్ డైరెక్టర్‌లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్



పెద్దపల్లి, అక్టోబర్ 04(మనం ప్రతినిధి): సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో ఖరీఫ్ 2022-23న సంబంధించి సీఎంఆర్ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకొని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సీఎంఆర్ రైస్ డెలివరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లులు సైతం నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరీ చేయాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రమ్‌కుమార్, మిల్లర్లు తిరుపతిరెడ్డి, అశోక్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## మహిళకు ప్రాణం పోసిన యశోద ఆసుపత్రి వైద్యులు

కరీంనగర్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అత్యంత అరుదైన గుండె శస్త్రచికిత్స చేసి ఓ మహిళకు కొత్త జీవితాన్ని అందించారు. ఈసందర్భంగా బుధవారం కరీంనగర్‌లోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి చీఫ్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ సత్య శ్రీధర్ కాలే మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. కరీంనగర్‌కు చెందిన చందూరి లత(54) సుమారు నెల రోజులుగా గుండెదడ, ఆయాసంతో, గట్టిగా ఊపిరి పీల్చుకోని పరిస్థితిలో బాధపడుతూ ఏడాది క్రితం హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రికి వచ్చిందని తెలిపారు. ఆమెకు ఈసీజీ, 2డీ ఇకో, యాంజియోగ్రాము పరీక్షలు నిర్వహించి, పదే పదే గుండెపోటు రావడంతో గుండె వ్యాకోచం చెందిందని గుర్తించినట్లు తెలిపారు. కార్డియాక్ రీమోడలింగ్ కేవలం ట్రాన్స్ ప్లాంట్ ప్రోగ్రామ్లకు ప్రత్యామ్నాయం కాదని, గుండె ఆగిపోయిన వారికి వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఇది శక్తివంతమైన చికిత్స అని ఆయన వివరించారు. ఇది ట్రాన్స్ ప్లాంటేషన్ అవసరమైన జనాభాలో పెద్ద భాగానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరు గంటల పాటు సాగిన ఈ శస్త్ర చికిత్సలో ఆమెకు బైపాస్ సర్జరీ, కార్డియాక్ అనాటమీ పునరుద్ధరణ, మిట్రల్ వాల్వ్ రిపేర్ తదితర ప్రక్రియలు జరిపి అరుదైన శస్త్రచికిత్స చేసినట్లు శ్రీధర్ కాలే వివరించారు. దీంతో ఆమె విజయవంతంగా కోలుకుందన్నారు. గుండెవైఫల్యం అనేది అతికొద్ది మందికి మాత్రేమ వస్తుందని తెలిపారు. గుండె వైఫల్యం చెందితే అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. వీటికి అన్ని రకాల వైద్యులు,



అధునాతన వైద్య సదుపాయాలు ఉన్న యశోద లాంటి ఆసుపత్రిలో ఇలాంటి అపరేషన్లు చేయడం ద్వారానే విజయవంతమవుతాయని పేర్కొన్నారు. నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో ఆపరేషన్ చేయడంతోనే ఇలాంటి రోగులకు నాణ్యమైన జీవితం దక్కుతుందన్నారు. గత ఏడాది కాలంగా లత పూర్తి ఆరోగ్యంగా జీవిస్తుందని ఆయన తెలిపారు. ఇటీవలె ఆమె అమెరికా వెళ్లి వచ్చిందని గుర్తుచేశారు. సాధారణ మందులతో గతంలో లాగా ఆనందమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. అనంతరం లత మాట్లాడుతూ తాను బతుకుతానని అనుకోలేదని, యశోద ఆసుపత్రిలోని వైద్యులు అందించిన వైద్య సేవలతో ఇప్పుడు సాధారణ జీవితాన్ని గడపడం సంతోషంగా ఉందన్నారు. పునః జన్మ ఇచ్చిన యశోద అనుపత్రి వైద్యులు డాక్టర్ సత్య శ్రీధర్ కాలే, వారి వైద్య బృందం, ఆసుపత్రి యాజమాన్యానికి రుణపడి ఉంటానని తెలిపారు.

# దళిత బంధు అందడం లేదని ఆవేదన

పెద్దపల్లి, అక్టోబర్04(మనం ప్రతినిధి): అర్హులైన వారికి దళిత బంధు అందడం లేదని ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన పలువురు బొమ్మకరవి, బొమ్మక చంద్రయ్య, సకినాల శ్రీనివాస్, గందం రామచందర్, జూపాక పద్మ, పల్లెర్ల ప్రమీల బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకుల జోక్యంతో కమీషన్లు ఇచ్చిన వారికి మాత్రమే దళిత బందు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కొందరు నాయకులు కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈసంఘటన దృష్టిలో ఉంచుకొని తగిన విచారణ జరిపి అర్హులైన లబ్దిదారులకు దళిత బంధు ఇప్పించాలని వారు కోరారు.

## మోడీ చిత్రపటానికి పసుపుతో అభిషేకం



ఇల్లంతకుంట, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః రాష్ట్రంలో పసువు బోర్డు ఏర్పాటు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడాన్ని హర్షిస్తూ మండల యువజన సంఘాల నాయకులు బెంద్రం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం మోడీ చిత్రపటానికి పసుపుతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ రైతుల నాలుగు దశాబ్దాల ఆకాంక్ష అయిన పసుపు బోర్డును ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు బోయిని రంజిత్ , బండారి రాజు, పోతురాజు పర్శరాములు, దండవేణి రజినీకాంత్, బొల్లారం ప్రసన్న, మామిడి హరీష్, కంచె మహేందర్, కర్ల లక్ష్మణ్, జంగం రాజు, భూమల్ల ప్రశాంత్, గుగ్గిళ్ల ఆంజనేయులు చిట్టాల శ్రీనివాస్, ఎగుర్ల బీరయ్య ఎల్లేంకి శ్రీనివాస్, ఉప్పుల జీవన్ రెడ్డి, మ్యాకల మల్లేశం, పయ్యావుల నవీన్, గౌరవేణి శ్రీనివాస్, దండ్ల సురేష్, శనిగరం అభి, గొట్టేముక్కుల శేఖర్, దూది సుధీర్ రెడ్డి, చొప్పరి వంశీ, పలుమారి రవి, కర్ల అరుణ్, సండేవేణి సతీష్, కొండికోప్పుల రమేష్, వట్టే భరత్, జనగాం మాధవి, సురువు లచ్చవ్వ, పోచయ్య, రాంరెడ్డి, మహేందర్, తదితర రైతులు పాల్గొన్నారు.

## గుండె వ్యాధులపై జాగ్రత్తలు అవసరం



రామగిరి,అక్టోబర్ 04,మనం న్యూస్ ః సింగరేణి ఉద్యోగులు గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలను పాటించాలని ఆర్జీ–3 జిఎం ఎన్.సుధాకర్‌రావు అన్నారు. సెప్టెంబర్ 29 న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారము జిఎం కార్యాలయము నందు జరిగిన అవగాహన కార్యక్రమములో ముఖ్యఅతిథిగా జిఎం ఆర్జీ–3 ఎన్.సుధాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని,నిత్యం ం చేస్తూ ఆహార నియమాలను పాటించాలని సూచించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ గుండె వ్యాధులపై వివరాలను తెలియజేస్తూ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఏ ఇంచార్జ్ జిఎం డి.బైద్య,ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా,ఫైనాన్స్ ఏజీఎం పి,శ్రీనివాసులు, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డిలతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ పల్లె ప్రతిమ



రామగిరి,అక్టోబర్ 04,మనం న్యూస్ ః రామగిరి మండలం రత్నాపూర్‌లో కేసీఆర్ బతుకమ్మ చీరలను బుధవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పంపిణీ చేశారు. ప్రతి మహిళకు ముఖ్యమంత్రి కేసీఆర్ కానుకగా వీటిని పంపిణీ చేసారని ఆమె తెలిపారు. 1027 చీరలు గ్రామంలో మహిళలకు బతుకమ్మ కానుకగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి,వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్,బొంగరాల రవి,వెగోలపు మల్లయ్య, సెక్రెటరీ పెండ్లి రమ్య,స్థానిక బిఆర్ఎస్ నాయకులు సందవెన కుమార్,ఓద్రే సురేష్,ఎలుక గట్టయ్య, బోగే సతీష్,బందేల అఖిల్,డీలర్ బోగే లక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ సందవెన జ్యోతి,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గంగుల మాటలు

# దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్లున్నాయి

**తమిళనాడుకు బియ్యం అమ్మకం వెనుక అధికార పార్టీ నేతల హస్తం**

**ఎనిమిదేళ్లుగా రేషన్ బియ్యం రీసైక్లింగ్ అవుతోంది**

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః మంత్రి గంగుల కమలాకర్ మాటలు దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్టున్నాయని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. బుధవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళనాడుకు బియ్యం అమ్మకం విషయంలో మంత్రి అనుచరుల హస్తం ఉందని ఆరోపించారు. మిల్లర్లు రైతుల వద్ద ప్రైవేటుగా కొన్న వడ్లు మరాడించి అమ్ముకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదని, కొంత మంది మిల్లర్లు మంత్రి గంగుల అండదండలతో ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్లను మరాడించి అమ్ముకుంటున్నారని ఆరోపణలున్నాయన్నారు. ప్రైవేటుగా రైతుల వద్ద కొనుగోలు చేసినట్టు చెక్కుల వివరాలు బయట పెట్టాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతూనే ఉన్నాయని, ఈ దందా వల్ల మంత్రి అండదండలతో కొంత మంది కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వస్తుందని కోట్ల రూపాయల పనులు జరుగుతున్నట్టు హడావిడి చేస్తున్నారని, ఆరు నెలల క్రితం వేసిన రోడ్లు నాణ్యత లోపం వల్ల చెడి పోయాయని తెలిపారు. లింకు రోడ్లు రెండు దశాబ్దాలుగా ఎవరు వేయలేదని, ఇప్పుడు తామే వేస్తున్నామని మంత్రి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదిహేను సంవత్సరాలుగా గంగుల కమలాకర్ ఎమ్మెల్యేగా ఉన్న సంగతి మరచి పోయారా అని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. సమైక్య రాష్ట్రంలో నిధులు



రాలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత నిధులు వస్తున్నాయని పదే పదే చెప్పే మంత్రికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లనే నిధులు వస్తున్నాయని చెప్పలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, శ్రవణ్ నాయక్, దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లాయక్, పొరండ్ల రమేష్, జీడి రమేష్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, నెల్లి నరేష్, మహమ్మద్ భారీ, సలిమొద్దిన్, అనసూయ, మామిడి సత్యనారాయణ రెడ్డి, వంగల విద్యా సాగర్, బాలబద్రి శంకర్, శేహెన్న, అశ్రఫ్ ఖురేషి, ఇమామ్, హనీఫ్, సోహెల్, సయ్యద్ ఖలీల్, బషీర్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



మంచిర్యాల, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న ఆలంపూర్ నుండి ప్రారంభించనున్న మాదిగల విశ్వరూప పాదయాత్ర పోస్టర్‌ను ఎంఎస్పిఎం, ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంఛార్జి గుండా థామస్, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్యలు బుధవారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకొని పోయి కేంద్రం మీద ఒత్తిడి తీసుకొని రావాలని డిమాండ్ చేస్తూ మాదిగల విశ్వరూప పాదయాత్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అధ్వర్యంలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర ప్రారంభ సభకు గ్రామ స్థాయి నుండి మొదలు కొని జిల్లా స్థాయి వరకు మాదిగల వర్గీకరణ వాదులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముల్కాల ప్రశాంత్, ఎంఎస్పి నియోజకవర్గ కో–ఆర్డినేటర్ మంతెన మల్లేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు కాంపల్లి ఉదయ్ కాంత్, చుంచు శంకర్ వర్మ, చెన్నూరి శ్రీనివాస్, చెన్నూరి విష్ణు, చిప్పకుర్తి మల్లేష్, జిలకర శంకర్, జీడి సారంగం, కాసిపేట కృష్ణ, గొగర్ల శేఖర్, మంతెన రాజమల్లు , వెంకన్న, చామార్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



మంచిర్యాల, అక్టోబర్ 4 (మనం న్యూస్): స్థానిక ఐదవ వార్డు సాయికుంటలో కోటి 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, స్థానిక వార్డు కౌన్సిలర్ హరికృష్ణ, హరీష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవాసమితి ద్వారా నిర్వహించే కార్యక్రమాలను

# విజయవంతం చేయండి



రామగిరి,అక్టోబర్ 04 మనం న్యూస్ ః రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి సేవాసమితి ద్వారా 2023–24 సంవత్సరానికి గాను నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకరరావు,ఆర్జీ–3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు లు అన్నారు.బుధవారం సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు సేవా సభ్యులతో జరిగిన సమీక్ష సమావేశానికి జిఎం ఆర్జీ–3 ఎన్.సుధాకరరావు,ఆర్జీ–3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెంటినరీకాలనీ,పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి శిక్షణ కోర్సులతో శిక్షణ ఇప్పించడం జరిగినదని,వారికి ఇటీవలే పరీక్షలు నిర్వహించడం జరిగినదని,అలాగే ఈ సంవత్సరం కూడా సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు,పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు వివిధ రకాల ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాజరైన సేవా సభ్యులు సెక్రెటరీగా కే.మల్లేశ్వరి, జాయింట్ సెక్రెటరీగా ఆర్.ఉమాదేవిలను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి,కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి,కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ రాంచెట్టి లక్ష్మణ్,సేవా సమితి కోఆర్డినేటర్ బి.రాయమల్లు,సుధాకర్‌లతో పాటు ఇతర సేవా సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# పోటెత్తిన పెద్దపల్లి జిల్లా కేంద్రం





ప్రతినిధులు, నాయకులు, డబుల్‌బెడ్‌రూంల దరఖాస్తుదారులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ఎమ్మెల్యే మౌనం వీడాలి

### డబుల్ బెడ్‌రూం ఇండ్ల దరఖాస్తు దారులతో మహాధర్నా

### ఆర్‌డీవో కార్యాలయం ముందు నిరసన

### మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు

పెద్దపల్లి,అక్టోబర్ 04(మనం ప్రతినిధి): డబుల్ బెడ్‌రూం ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మౌనం వీడాలని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు మండిపడ్డారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ముందు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల దరఖాస్తు దారులతో మహాధర్నా చేపట్టి, ఆర్‌డీవోకు డబుల్ బెడ్ రూం ఇండ్ల దరఖాస్తుదారులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. పెద్దపల్లి పట్టణంలో భ్యారీ చేపట్టారు. కాంగ్రెస్‌పార్టీ పక్షాన పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని, పట్టణాలలోని, వివిధ గ్రామాలలోని పేద ప్రజల నుండి స్వీకరించిన 11000పై చిలుకు దరఖాస్తులను అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 9ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం ఎదురుచూసిన లబ్ధిదారులకు ఆశలు ఆడియాశలు గానే ఉన్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికలలో డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి పేద ప్రజలను మోసం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తామని, దళిత గిరిజనులకు రూ.6లక్షలతో పాటు ఇంటి నిర్మాణానికి స్థలం అందిస్తామని విజయరమణారావు బరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమలు, మండల పార్టీ అధ్యక్షులు, పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, కాంగ్రెస్‌పార్టీ



# బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

## టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

తిమ్మాపూర్, అక్టోబర్ 4 (మనం న్యూస్): రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ ప్రతి రైతు సంక్షేమం కోసం విశేష కృషి చేస్తోందని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన కార్యాలయ భవనం, 2వేల750 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన నూతన గోదాములను మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రవీందర్ రావు మాట్లాడుతూ రెండున్నర కోట్లతో పోరండ్ల సొసైటీ పరిధిలో 2 గోదాములను, 2750 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన నూతన గోదాములను నిర్మించామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 23లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం 73 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం తో గోదాములను నిర్మించినట్లు తెలిపారు. గతంలో గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి కరువుతో తాగునీరు, సాగునీరుకు ఇబ్బంది అయ్యేదన్నారు. కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిర్మించి, తెలంగాణను సస్యశ్యామల చేసేందుకు కాలువల ద్వారా సాగునీటిని అందిస్తూ నేడు లక్షల ఎకరాల్లో వరి సాగు చేసే విధంగా కృషి చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వందేనని తెలిపారు. రాష్ట్రంలో నేడు భూగర్భ జలాలు కూడా గణనీయంగా పెరిగాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవసాయ రంగం, రైతులకు అనేక సంక్షేమ పథకాలను అంద జేస్తున్నదని, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రైతులకు, ప్రతి పనికి లోన్లు ఇస్తూ ఆర్థిక చేయూతను



అందజేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ రైతు బావుంటే దేశం బాగుంటది అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ తెలంగా ణలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా భారీ ప్రాజెక్టులు నిర్మించి, వ్యవసాయ రంగానికి సాగు నీటిని అందించి, తెలంగాణను సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. రికార్డు స్థాయిలో వరిని పండించి నేడు దేశానికే అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ అగ్రస్థానంలో ఉండడం గర్వకారణమన్నారు. రైతుల పక్షపాతిగా కెసిఆర్ ప్రభుత్వం రైతుకు పెట్టుబడి, రైతు భీమా తో పాటు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు సిఇవో సత్యనారాయణ రావు, డిసిఓ రామానుజాచార్యులు, నాబార్డు డిడిఎం జయప్రకాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, స్థానిక సర్పంచ్ రెడ్డి త్రివేణితిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



సుల్తానాబాద్, అక్టోబర్ 04,మనం న్యూస్ : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల కరస్పాం డెంట్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో నాలుగు మండలాలు పాల్గొనగా సుల్తానా బాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తాచాటారు. మండల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కబడ్డీ పోటీల్లో అండర్-17 బాలికలు మొదటి బహుమతి, అండర్-17 బాలురు రెండవ బహుమతి, అండర్-14 బాలురు రెండవ బహుమతి సాధించగా సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-14 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-14 ఇయర్స్ బాలురు మొదటి బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్‌కుమార్,ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,ఇక్బాల్,శివ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆటపాటలతో కూడిన విద్యనభ్యసించాలని

## గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

## ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్

సుల్తానాబాద్,అక్టోబర్ 04 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండల కేంద్రంలో,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన పోటీల్లో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు కబడ్డీ క్రీడలో అండర్-14 గర్ల్స్ విభాగంలో డి.శ్రీనిధి జోనల్ స్థాయిలో సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అలాగే కబడ్డి అండర్-17 విభాగంలో కె.అజయ్,కబడ్డీ అండర్ 14 విభాగంలో సాయిచరణ్‌లు జోనల్ స్థాయిలో రన్నర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి తగ్గుతుందని,కేవలం సెల్ ఫోన్,కంప్యూటర్ జాయ్ స్టిక్ గేమ్లకు పరిమితం ఆవతున్నారని,దీని వల్ల వారికి చిన్నతనంలోనే కంటికి సంబంధించిన సమస్యలు,సోమరితనం,ఊభకాయం లాంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.అలాకాకుండా విద్యార్థులు మట్టిలో ఆడటం ద్వారా మట్టిలో ఉన్న రేణువుల ప్రత్యక్ష తాకిడి వల్ల రక్తప్రసరణ జరిగి మెదడుకి,శరీర సౌష్టవానికి,మానసిక ఉల్లాసానికి దోహదపడుతుంది.ఆటల వల్ల విద్యార్థులకు సూర్యుని నుండి లభించే డి కూడా శరీర పెరుగుదలకు





ఉపయోగపడుతుంది.కాబట్టి విద్యార్థులు ఆటపాటలతో కూడిన విద్యనభ్యసించాలని సూచించారు. అంతే కాకుండా క్రీడల సర్టిఫికెట్ కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత ఉంటుందని తెలియజేస్తూ,ఇటీవల జరిగిన ఎస్‌జిఎఫ్ వివిధ పోటీలలో 17 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారని హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేసారు. ఇందుకు గాను సీనియర్ పీజీటీ జినుగు బిక్షం,పీఈడీ వెంకటలక్ష్మి,సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# దసరా పండుగ చీరలు పంపిణీ చేసిన ఎంపీపీ జక్కుల ముత్తయ్య

## ఆడబిడ్డలకు కొండంత అండ ముఖ్యమంత్రి కేసీఆర్



ముత్తారం,అక్టోబర్ 04,మనం న్యూస్ : ఆడ బిడ్డలకు కొండంత అండ మన సీఎం కేసీఆర్ అని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న దసరా పండుగా చీరలను ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దసరా సద్దుల బతుకమ్మ పండుగలకు కొత్త బట్టలు కొనుక్కోవడం ఆనవాయితీగా వస్తుందని,తెలంగాణలో ఒక్క ఆడబిడ్డ కూడా ఇబ్బంది పడవద్దని సీఎం కేసీఆర్ ఉచితంగా చీరలు ఆడబిడ్డలకు ఆడబిడ్డలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్,నయాబ్ తహసీల్దార్ ఉదయ్ కుమార్,ఎంపీవో వేణుమాధవ్,వైస్ ఎంపీపీ రవీందర్‌రావు,ఎంపీటీసీలు బియ్యాన్ని శ్యామల సదానందం,రామగల పోచమ్మ మధుకర్,కిషన్ రెడ్డి,సర్పంచులు మేడగోని సతీష్‌గౌడ్,ఎర్రం శారద సదానందం,రేషన్ డీలర్లు,ఎంపీడీవో సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# సుందరంగా ముస్తాబవుతోన్న మంచిర్యాల

**- రోజు రోజుకు అభివృద్ధిలో పోటీ పడుతున్న నగరం**

**- రహదారి వెడల్పు, సెంట్రల్ డివైడర్లు, లైటింగ్ పనుల వేగవంతం**

మంచిర్యాల, అక్టోబర్ 4 (మనం న్యూస్ ): ఒకప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లో ఉన్న మంచిర్యాల జిల్లా కేంద్రంగా మారడంతో పట్టణం రూపు రేఖలే మారి పోతున్నాయి. సుందరంగా రూపు రేఖలు దిద్దుకుంటూ దినాదినాభివృద్ధి చెందుతోంది. మంచిర్యాల ఐ బి చౌరస్తా దగ్గర , వెంకటేశ్వర టాకీస్ –మార్కెట్ చౌరస్తా, లక్ష్మి టాకీస్ చౌరస్తా దగ్గర ఏర్పాటు చేస్తోన్న ఐల్యాండ్‌లు ఆకర్షిణీయంగా ఉన్నాయి. ఐ బి చౌరస్తా దగ్గర నుంచి ఏసిసి వరకు డివైడర్లను ఏర్పాటు చేసి రకరకాల పూలు, అందమైన మొక్కలను ఏర్పాటు చేస్తూ కొట్లాదీ రూపాయలతో నగర రూపు రేఖలను మార్చే పనిలో ఆర్.అండ్ .బి శాఖ తల మునకలై ఉంది. ఇక పట్టణం నుంచి వెళ్ళే జగదల్ పూర్ –నిజామాబాద్ జాతీయ రహదారి వెడల్పు పనులు కూడా చక చక సాగుతున్నాయి . ఈ రోడ్డు పూర్తయితే ఫోర్ లైన్స్‌తో రవాణా సౌకర్యం మరింత మెరుగుకానుంది. కాగా పూర్వ ఆదిలాబాద్ నుంచి జిల్లాల పునర్వ్యవస్తీకరణలో భాగంగా మంచిర్యాల జిల్లాగా 11,అక్టోబర్ 2016 నాడు అవతరించింది. మంచిర్యాల పట్టణం గోదావరి నది ఒడ్డున ఉత్తర భాగం లో ఉన్నది. దీని చుట్టూరత కొమురం భీమ ఆసిఫాబాద్,నిర్మల్,జగిత్యాల్ ,పెద్దపల్లి,భూపాల్ జిల్లాలు ఉన్నాయి.గోదావరి ,ప్రాణహిత నదులు మంచిర్యాల గుండా ప్రవహిస్తుంటాయి. సికింద్రాబాద్ డివిజన్ లోని






ఏ–కేటగిరి రైల్వే స్టేషన్ లో మంచిర్యాల ఒకటి. ఆర్టీసి డిపో కూడా ఉన్నది. బారస పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అభివృద్ధి పనుల పేరున కోట్లాది రూపాయల నిధులతో శంకుస్థాపన లు, భూమిపూజల పేరున సుడి గాలి పర్యటనలు చేస్తున్నారు. ప్రతి పక్షాల నుంచి కొన్ని రాజకీయ ఆరోపణలు వస్తున్నా కూడా మంచిర్యాల పట్టణం లో కూడా స్థానిక పెద్దపల్లి ఎం.పి. బోర్లకుంట వెంకటేష్ నేత, , ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా కలెక్టర్ ,ఇతర అధికారులు పలు అభివృద్ధి పనులకు భూమిపూజ ,శంకుస్థాపన లు చేశారు. రోడ్లు మరియు భవనముల శాఖకు చెందిన 35.00 కోట్ల రూపాయలతో చేపట్టనున్న మంచిర్యాల ఐ.బి.చౌరస్తా నుంఛి శ్రీనివాస గార్డెన్ వరకు కి.మీ.251/900 నుంఛి కి.మీ.255/700 నాగా 3.80 కి.మీ వరకు నిర్మించనున్నఎచ్ .కే.సి.రోడ్డు కు, అదేవిదంగా వరుసల రహదారి వెడల్పు, సెంట్రల్ డివైడర్స్, సెంట్రల్ లైటింగ్, 2 బ్రిడ్జీలు, 6 కల్వర్టుల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. ఐబీ చౌరస్తా నుండి శ్రీనివాస గార్డెన్ వరకు రోడ్డు వైన్డింగ్ శంకుస్థాపన శ్రీనివాస గార్డెన్ వద్ద చేయగా' లక్ష్మీ టాకీస్ బైపాస్ సిసి రోడ్ మరియు స్ట్రీట్ లైట్స్ కోసం అక్కడ ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ప్రారంభోత్సవం చేసారు. మంచిర్యాల పట్టణం లోని లక్ష్మీ టాకీస్ నుండి వైశ్యా భవన్ వరకు రూ.15 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించిన, బైపాస్ సి.సి. రోడ్ మరియు సెంట్రల్ లైటింగ్ ను పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత ,మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావులు అభివృద్ధి పనుల పేరున కోట్లాది రూపాయల నిధులతో శంకుస్థాపన లు, భూమిపూజలు చేశారు.ఒకసారి గతోం లోకి వెళితే 50 లేదా 40 ఏళ్ల క్రితం ఉన్న మంచిర్యాల ఊరును నేటి పట్టణాన్ని



ఎవరైనా పరిశీలిస్తే అసలు నాటి మా మంచిర్యాల ఊరేనా ..మేము పుట్టి పెరిగిన ఊరేనా అని అవ్వాక్కు అవుతున్నారు. నాటి కొంతమంది పెద్ద మనుషులను కదిలిస్తే వారి మాటల్లో ప్రస్తుత రైల్వే సమీపంలో బస్సు లు ఆగే ప్రదేశం ఉండేదని, నిర్మల్ డిపో కు చెందిన ఎర్ర బస్సులు మూడో నాల్గో రాకపోకలతో బెల్లంపల్లి, చెన్నూర్ ,మందమర్రి,రామకృష్ణాపూర్ ప్రాంతాలకు వెళ్ళే వారమని, ఇంత పబ్లిక్ కూడా లేదని , ఐదు పైసలు నుంచి పావలా,అర్థ రూపాయి టికెట్ ఇపుడు పది నుంచి పదిహేను రూపాయల వరకు పెరిగాయని అప్పటి ముచ్చట్లు చెప్పారు. మంచిర్యాలలో నాడు వందల సంఖలో గూన పెంకు టిల్లు ,గుడిసెలు ఉండగా నేడు ఏడెనిమిది బహుళ అంతస్తుల వరకు పెరిగాయి. తర్వాత సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ గా మారి రాష్ట్రంలోనే పేరు తెచుకుంది. నాడు గ్రాము బంగారం కొనాలన్న, బట్టలు కొనాలన్నా బొగ్గు బాయిలున్న బెల్లంపల్లి, మందమర్రి,రామకృష్ణాపూర్ ప్రాంతాలకు వెళ్లి కొనుకునే వారు. ఇపుడు బొగ్గు బాయిల ప్రాంతాల నుంచీ కాకుండా ఇతర ప్రాంతాల వారు కూడా మంచిర్యాలకు వచ్చి ప్రతీది కొనుక్కుని వేలుతున్డటం విశేషం .పెద్దలు అదే అంటారు పర్శితులను బట్టి వారు వీరు అవుతారు, వీరు వారు అవుతారని. అంతేకాదు పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ పెరిగాయి. ఇపుడు చుట్టుపక్కల బెల్లంపల్లి, చెన్నూర్ ,మందమర్రి,రామకృష్ణాపూర్ వారే కాకుండా ఉమ్మడి జిల్లాల నుంఛి ఇక్కడికి వస్తున్నారు కూడా. అదేవిధంగా విద్య,వైద్యం లలో కూడా సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులు వచ్చాయి, 250 పడకలతో 2021 లో పెద్ద ఆసుపత్రి ,మెడికల్ కాలేజీ లు ఏర్పాటై రోగులకు ఎనలేని సేవలు అందిస్తున్నాయి. పి.జి.,డిగ్రీ,జూనియర్ ప్రైవేటు కాళాశాలలు సకల సౌకర్యాలతో సేవలు అందిస్తున్నాయి .పట్టణంలో ఉన్న ఏ.సిసి క్వారీ జాతర జిల్లలోనే పెద్ద జాతర. కుటుంబ జనాభా పరంగా 2011 గణాంకాల ప్రకారం మండల జనాభా 1,95,228 పురుషులు, 99,597 స్త్రీలు 95,631 ఉన్నారు. ప్రస్తుతం ఈ సంఖ్య 2,25,000 చేరుకుందని అంచనా.

## గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



ఇల్లందకుంట మనం న్యూస్: మండల కేంద్రంలో 20లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్‌రెడ్డి తో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కెసీఆర్, మున్సిపల్ మంత్రి కెటిఆర్ ల నాయకత్వంలో అభివృద్ధేధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని,టెంపుల్‌సిటీగా మారుస్తానని అన్నారు. తదుపరి బీరన్న గుడి కమిటీ హాల్ నిర్మాణం కోసం కురుమ సంఘం కులస్తులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఐలయ్య, దంసాని విజయకుమార్, తిరుపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన కందాల కొమురెల్లి, పుట్టరాజు,మొగిలి,తెడ్ల ఓదెలు, దర్గుల రాకేష్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణతో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైనా ఆగని పాదయాత్ర

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి మళ్లీ అస్వస్థత**

**- చాతిలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తరలింపు**

**- ఉపశమనం కావడంతో మళ్లీ యాత్ర కొనసాగింపు**



రామగిరి,అక్టోబర్ 04,మనం న్యూస్ ః నియోజకవర్గ ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని ,కాంగ్రెస్ కుట్రలు,కుతంత్రాలతో పాటు అబద్దాలను నమ్మిమోస పోవద్దని ప్రజలకు అవగాహన కల్పించేలా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో పలుమార్లు ఆయన అస్వస్థతకు గురైనా యాత్రను ముందుకు నడిపిస్తున్నారు. ముత్తారంలో గత నెల 25న పాదయాత్రను ప్రారంభించగా మల్హర్,కాటారం, మహాముత్తారం,మహాదేవ్‌పూర్ మండల మీదుగా సుమారు 250 కిలో మీటర్ల పై చిలుకు పాదయాత్రను చేపట్టిన క్రమంలో మహాదేవ్‌పూర్,మంథని మండలాల్లో పుట్ట మధుకర్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అయితే వైద్యుల పర్యవేక్షణలో వైద్య చికిత్స పొంది కొంత ఉపశమనం లభించడంతో తిరిగి పాదయాత్రను కొనసాగిస్తున్నారు. రెండు రోజుల క్రితం వరకు బారీ వర్షాలు కురియడం,మళ్లీ ప్రస్తుత తీవ్రంగా ఎండలు మండుతున్నా తన యాత్రను ఆపడం లేదు. మంగళవారం రాత్రి రామగిరి మండలం బేగంపేట వద్ద ఆస్వస్థతకు గురికాగా అంబులెన్స్‌లోనే వైద్యసేవలు అందించారు. తిరిగి మళ్లీ బుధవారం పాదయాత్ర కొనసాగిస్తున్న క్రమంలో మళ్లీ అస్వస్థతకు గురై చాతిలో నొప్పి రావడంతో వెంటనే సెంటనరీ కాలనీలోని డిస్పెన్సరీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు.కొద్ది సేపటి తర్వాత కోలుకున్న ఆయన తిరిగి పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల కోసమే ఈ యాత్రను మొదలు పెట్టానని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా యాత్రను ఆపేదిలేదంటూ పుట్ట మధు పేర్కొనడం విశేషం.



## బతుకమ్మ పండుగ పంపిణీకి సిద్ధమైన చీరలు



ఇల్లందకుంట మనం న్యూస్: ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే బతుకమ్మ పండుగ చీరెలను మండలంలోని అన్నీ గ్రామాలకు పంపిణీ చేసినట్లు తహసీల్దార్ రాణి తెలిపారు. మండలంలోని 18 గ్రామాలకు గాను 10 765 చీరెలు వచ్చినట్లు తెలిపారు. అలాగే రాబోయే శాసనసభ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓటరులీస్ట్ల అంతిమ ప్రచురణ బుధవారం చేసినట్లు రాణి తెలిపారు. ఎవరికైనా ఏమైనా ఇబ్బంది ఉంటే ఓటరు లీస్ట్ పేరు తప్పి పోయినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఓటర్ హెల్ప్లైన్ యాప్ ద్వారా తమ మొబైల్‌కు ఆధార్‌కార్డు లింక్ అయినట్లయితే ఓటరు లీస్ట్‌లో పేర్లను చూసుకోవచ్చని తెలిపారు. ఇందులో ఎలాంటి సందేహాలు ఉన్న బూత్‌లెవల్ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా మామిడి సంపత్



చిగురుమామిడి, అక్టోబర్ 4 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శిగా మామిడి సంపత్ ను ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. బొమ్మనపల్లి గ్రామంలో నూతన కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అందే స్వామి,మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి,సహాయ కార్యదర్శి అందే చిన్న స్వామి లు హాజరైనారు.ఎన్నికల అనంతరం గ్రామ కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచి గతంలో కమ్యూనిస్టు పార్టీ పనిచేసిన సేవలను ప్రజలకు వివరిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ సహాయ కార్యదర్శి అందే సంపత్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, రైతు సంఘము అధ్యక్షులు మామిడి రాజు, సీనియర్ నాయకులు బండారి తిరుపతి, కుందేళ్ళ మల్లయ్య, కుందేళ్ళ వెంకన్న, మామిడి నరేష్, అనిల్, అంజి, సంపత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా బడుగు లింగం



ఇల్లంతకుంట, అక్టోబర్ 4 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బడుగు లింగం ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు ఉత్వర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవ రెడ్డి, మాజి అధ్యక్షుడు పసుల వెంకటి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# ముదిరాజులను బిసి 'ఎ' గ్రూప్‌లో చేర్చాలి

**- ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**- ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి**



: తెలంగాణ ముదిరాజ్ మహాసభ మత్స్య విభాగం అధ్యక్షులు నగేష్ ముదిరాజ్

కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 4 (మనం న్యూస్): శాసనసభ ఎన్నికల లోగానే ముదిరాజులను బిసి ఏ గ్రూప్‌లో చేర్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మత్స్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేష్ ముదిరాజ్ కోరారు. రాష్ట్రంలోని ముదిరాజుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ కులస్తులు 60 లక్షల మంది ఉన్నందున, జనాభా ప్రాతిపదికన వచ్చే శాసనసభ ఎన్నికల్లో టికెట్లు కేటాయించాలని ఆయన అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో 5 లక్షల మంది ముదిరాజులతో ముదిరాజ్ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ముదిరాజ్ నేతలు ఈటల రాజేందర్, కాసాని జ్ఞానేశ్వర్, బండ ప్రకాష్, జగన్మోహన్‌రావు తదితరులు ఈ మహాసభలో పాల్గొంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని ముదిరాజు కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐదువేల పైచిలుకు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘాలు ఉన్నాయని, ఆయా సంఘాలకు నాణ్యమైన చేప పిల్లలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముదిరాజులను గ్రూప్ ఏ లో చేరుస్తూ జీవో ఎంఎస్ 15 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోర్టు వివాదాల కారణంగా ఈ జీవో అమలు నిలిచిపోయిందని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేకమార్లు ముదిరాజులను బిసిఏ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కమిషన్ ద్వారా సరైన నివేదిక పంపించడంలో విఫలం కావడం వల్ల, రిజర్వేషన్ వర్తించక ముదిరాజ్ యువత విద్య, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ముదిరాజ్ కులస్తులకు సంబంధించి మూడు సంఘాలు ప్రధానంగా పనిచేస్తున్నా, వారి హక్కులు సంక్షేమం కోసం పోరాడటంలో తామంతా ఐక్యంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.

# వాగేశ్వరి కళాశాలలో నూతన విద్యార్థులకు అవగాహన సదస్సు




తిమ్మాపూర్, అక్టోబర్ 4 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో బుధవారం బి ఫార్మసీ, డి ఫార్మసీ కోర్సుల్లో చేరిన నూతన విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల సమ క్షంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాగేశ్వరి కళాశాలల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని, విద్యార్థులు క్రమశిక్షణ, సమయ పాలనతో కష్టపడుతూ కళాశాలలో ఉన్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకొని భవిష్య త్తులో ఉత్తమ ఫార్మసిస్టులుగా రూపొందాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి ఫార్మా రంగంలో తక్కువ ధరకు మంచి మందులను తయారుచేసి పేదవారికి అందుబాటులోకి తేవాలన్నారు. విద్యార్థులపై వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు విశ్వనాథ్ వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్.రామకృష్ణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సమాజ ఉన్నతికి తోడ్పడాలి

**మహిళా పోలీసు స్టేషన్ సిఐ శ్రీనివాస్**

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 4 (మనం న్యూస్): ప్రతి ఒక్కరి ప్రవర్తన సమాజ ఉన్నతికి తోడ్పడేలా ఉండాలని కరీంనగర్ మహిళా పోలీసు స్టేషన్ సిఐ శ్రీనివాస్ సూచించారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మైనర్, మేజర్ రెస్పాండెంట్‌లకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా హైదరాబాద్ నుండి ప్రఖ్యాత సైకాలజిస్ట్ ఆఫీసర్లతో ఉదయం నలుగురు మైనర్ రెస్పాండెంట్ కు మధ్యాహ్నం 23 మేజర్ రెస్పాండెంట్స్‌కు కౌన్సిలింగ్ ను నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలను వేధించే పద్ధతిని మార్చుకోవాలని, లేని పక్షంలో కేసుల వల్ల జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించే వారి పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తున్నామని ఆయన తెలిపారు. నగరంలో షీ టీమ్‌లు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని మహిళలు, పిల్లల పట్ల జరిగే వేధింపులను నిర్భయంగా షీ టీమ్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ పరుశురాం, ఎఎస్సై విజయమణి తదితరులు పాల్గొన్నారు.



మనం
నిజామాబాద్
కామారెడ్డి

# నరేంద్ర మోడీవి అసత్యపు ఆరోపణలు

## కెసిఆర్ చరిష్మాను చూసి తట్టుకోలేకపోతున్నారు

## మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



భీంగల్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః నిజామాబాద్ సభలో ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడాడని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భీంగల్ మండలం సికింద్రాపూర్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసిఆర్ పై ప్రధాని మోడీ అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మీద ప్రధాని ఆరోపణలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. కేసిఆర్ పై చేసిన అవినీతి ఆరోపణలకు ఆధారాలు చూపెట్టకుంటే మోడీ యావత్ తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా కెసిఆర్‌కు పెరుగుతోన్న చరిష్మాను చూసి బిజెపి నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. అసలు మోడీనే అత్యంత అవినీతి పరుడని అంతర్జాతీయ మీడియా సంస్థలు కోడై కూస్తున్నాయన్నారు. దేశంలో ప్రభుత్వ సంస్థలన్నీ తన మిత్రుడు అదానికీ అప్పనంగా కట్టబెడుతున్నడని, ఆస్ట్రేలియా బొగ్గు గనులు, శ్రీలంక లో పవర్ ప్రాజెక్ట్ పనులు ప్రధాని మోడీ ప్రమేయం తోనే వచ్చాయని ఆ దేశంలో ఉన్నత స్థాయి వ్యక్తులే బహిరంగంగా మాట్లాడారని,అక్కడి దేశ ప్రజలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి నిరసనలు చేశారన్నారు. మోడీ సచ్చీలుడైతే నిజాలను నిరూపించాలని డిమాండ్ చేశారు. 12 లక్షల కోట్ల రూపాయల దేశ ప్రజల సొమ్మును తన కార్పొరేట్ మిత్రుల కోసం రుణమాఫీ చేశారని, అలా అక్రమంగా వచ్చిన సొమ్ముతో ఎనిమిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కుల్చారని వేముల ఆరోపించారు. తెలంగాణలో ఒక్కోఎమ్మెల్యేకు 100 కోట్లు పెట్టి కొంటామని బీజేపీ పంపిన స్వాములు వీడియో రికార్డు మాటలు దేశమంతా చూసిందన్నారు. అవినీతికి కేరాఫ్ మోడీ అని దుయ్యబట్టారు. కేసిఆర్ ఎన్డీయే లో కలుస్తా అన్నాడని ఓ కట్టుకథ అల్లి బహిరంగ సభలో చెప్పడం మోడీ చౌకబారు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. కేటీఆర్ సీఎం కావడానికి మోడీ ఆశీర్వాదం అవసరం లేదని, తమకు 100 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని సీఎం కావడానికి 60 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం సరిపోతుందని ఆయన తెలుసుకోవాలని సూచించారు.

# వంద పడకల ఆస్పత్రి అంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నారు



- ఆస్పత్రికి తగిన సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం విఫలం
- కనీస వసతులు కరవై రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- మోసపూరిత ప్రకటనలతో జీవన్‌రెడ్డి పబ్బం గడుపుతున్నారు

: కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి

- ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన కాంగ్రెస్ బృందం

ఆర్మూర్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రిని వంద పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి పరిచామని ప్రకటించుకుంటోన్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాటల్లో నిజం లేదని కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేళ్లుగా ప్రకటనలకే పరిమితం అవడమే తప్ప, ఆసుపత్రిలో కనీస వసతులను కల్పించడంలో ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వినయ్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ బృందం బుధవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి ఆసుపత్రిలోని రోగులు, సిబ్బంది, ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగరాజును కలిసి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతు ఆసుపత్రి విషయంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి 100 పడకల ఆసుపత్రిగా మార్చానని ప్రకటిస్తూ గత తొమ్మిదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కావడం మాటలా ఉంచి, కనీస వసతులు కూడా కరవయ్యాయన్నారు. 100 పడకల ఆసుపత్రిగా మారితే దానికి అనుగుణంగా 45 మంది డాక్టర్లు ఉండాలని, కాని ప్రస్తుతం 15 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఇందులో 12 మంది డాక్టర్లు వేరే ఆసుపత్రిల నుండి డిప్యూటేషన్ పై వచ్చిన వారేఅని తెలిపారు. స్టాఫ్ నర్సులు, నర్సులు కలిసి 60 మందికి పైగా ఉండాల్సి ఉండగా, కేవలం 20 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. ఆస్పత్రిలో స్కానింగ్ సౌకర్యం లేదని, ల్యాబ్ అసిస్టెంట్లు, థియేటర్ అసిస్టెంట్లు, ఫార్మసిస్టలు లేరని, బ్లడ్ బ్యాంక్ కూడా లేదన్నారు. రోగులను తీసుకెళ్లటానికి వీల్ చైర్లు కూడా ఆస్పత్రిలో లేకపోవటం సిగ్గు చేటు అని అన్నారు. ప్రసూతి సేవలు తప్ప మిగతా ఎటువంటి సేవలు, ఆపరేషన్లు ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించడం లేదని, ఎమర్జెన్సీ అయితె నిజామాబాద్‌కు పంపుతున్నారని వినయ్ రెడ్డి తెలిపారు. పట్టణంలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువ ఉందని వాటి బారిన పడ్డ వారికి మందులు కూడా అందుబాటులో లేవన్నారు. 24 గంటల పాటు ముఖ్యమంత్రి వెంట ఉండే జీవన్ రెడ్డి ఆసుపత్రికి సదుపాయాలు కల్పించటంలో విఫలమయ్యారని విమర్శించారు. చిత్త శుద్ధితొ పని చేస్తే ఇప్పుడు కుక్కర్లు పంపిణీ చేసే పరిస్థితి జీవన్‌రెడ్డికి రాకపోయేది అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమం పేరిట ప్రజలను మోసం చేస్తోన్న జీవన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబ గౌడ్, మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీద్, జిమ్మి రవి, మందుల పోశెట్టి, అబ్దుల్ ఫయీమ్, మీసాల రవి, కర్ణం గంగాధర్, పురుషత్తం,నర్సారెడ్డి, రాజారెడ్డి, గంగాధర్, ఉస్మాన్, బాల కిషన్, మెహబూబ్, పెద్ద పోశెట్టి, పాషా, హబీబ్, వాసీం, ప్రవీణ్, సునీల్, బారి, అలీమ్,బంద ప్రసాద్, అమృత్, భగత్, అభినవ్, భోజందర్, రాజక్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి వేముల



భీంగల్, అక్టోబర్ 4 (మనం న్యూస్): పట్టణంలో నిర్వహించనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా 100 పడకల హాస్పిటల్ అప్రోచ్ రోడ్ అభివృద్ధి పనుల శంకుస్థాపన , భీంగల్ వేల్పూర్ రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఎక్స్ టెన్షన్ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా మోర్తాడ్ భీంగల్ రోడ్ పై కల్వర్టు నిర్మాణం, మదరసా గ్రేవ్ యార్డ్ ప్రారంభోత్సవం, పురానిపేట్ రోడ్ పై కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన, నందిగల్లీ స్మశాన వాటిక ప్రారంభోత్సవం, భీంగల్- ముచ్కూర్ రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఎక్స్ టెన్షన్ పనుల శంకుస్థాపన, బోయిగల్లీ స్మశాన వాటిక, బోదిరే గల్లి స్మశాన వాటిక ప్రారంభోత్సవం, భీంగల్ బైపాస్ బిటి రోడ్ పనుల శంకుస్థాపన, బడా భీంగల్ రోడ్ వైపు రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఎక్స్ టెన్షన్ పనుల శంకుస్థాపన, పాత పోలీస్ స్టేషన్ వద్ద మున్సిపాలిటీ పార్క్ ప్రారంభోత్సవం, రాథం చెరువు ట్యాంక్ బండ్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి ఆశీర్వదించండి

## : ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 4 (మనం న్యూస్)ః ఆర్మూర్ నియోజక వర్గంలోని గ్రామాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందున్నందున మరోసారి తనను గెలిపించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆలూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తాంబూరి శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, రైతు బంధుతో పాటు అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆలూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆలూర్ లో వంతెనలు బీటీ రోడ్లు కుల సంఘాలకు కమిటీ భవనాలకు నిధులు కేటాయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాయమాటలను నమ్మవద్దని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సొసైటీ చైర్మన్ తాంబూరి శ్రీనివాస్ తో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజేశ్వర్, సర్పంచులు గడ్డం సరోజ గంగారెడ్డి, గంజి నరసయ్య, ఇందూరు సాయన్న, బండమీది జమున గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి మల్లేష్, లినిత మహేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ లోకముత్యం రెడ్డి వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇట్టడి లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేసి ముత్తేన్న, బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కలిగోట గంగాధర్, సొసైటీ సీఈఓ తొర్తి మల్లేష్, రైతులు పాల్గొన్నారు.